పిల్లవాడి పాలకై
ముడుపు డబ్బు
వాడితే
అది అతను
చేసిన పాపమా?

శ్రీరాజ్
కథ

# ముడుపులు

చంటాడు ఏడుస్తున్నాడు విరామం లేకుండా.

"అబ్బబ్బా! ఏమిటీ దిక్కుమాలిన గోల?... ప్రశాంతంగా పది నిమిషాలు పూజ చేసుకోవడానికి కూడా వీలుపడి చావదీ ఇంట్లో..." అప్పుడే పూజ ముగించి, బయటకు వచ్చిన జోగిరాజు చిరబుర లాడిపోయాడు.

నట్టింట ఓ మూల కూర్చొని, ఒళ్లో చంటాడ్ని సముదాయిస్తున్న విజయ మావ గారి మొఖంలోకి చూసింది.

రాత్రి సంఘటన ఇంకా ఆమె కళ్ళలో మెదులుతూ ఉంది.

జోగిరాజు రోజూ తాగుతాడు. నిన్న రాత్రి మరీ ఎక్కువగా పుచ్చుకున్నట్లుంది. తూలుతూ పడుతూ ఇంటికి వచ్చాడు. ఒంటిమీద తెలివి లేదు. పైగా ఒకటే వాగుడు కూడా. అదృష్టం బావుండి ఇద్దరు కొడుకులు ఆ సమయంలో ఇంట్లో లేరు. ఉంటే, ఆ తండ్రీ, కొడుకుల మధ్య వాగ్యుద్ధం జరిగేది.

విజయ మజ్జిగ తీసుకొచ్చి ఇచ్చింది.

అతను పుచ్చుకోలేదు. మంచమ్మీద వాలిపోయాడు.

అప్పుడు కూడా చంటాడు ఏడుస్తున్నాడు విరామం లేకుండా.

జోగిరాజు కారణం ఏమిటని అడిగాడు.

ఆమె విషయం చెప్పింది.

"ఒకటి కాదమ్మా... వంద... వంద తెచ్చి పడేస్తాను. తాతను నేనుండగా వాడికి లోటేమిటమ్మా!... తెల్లారేసరికి తెస్తాను... మాడమ్మా! చిన్నప్పుడు మీ ఆయన్ని



ఒక్కసారి... ఒక్కదాని గురించి కూడా ఏడవనివ్వలేదు. నేనూ, మీ అత్తయ్యా ఏ లోటూ తెలియకుండా ఎంతో ముద్దుగా పెంచాం. గాని ఈ వెధవ... చాతగాని వెధవ వంటాడ్నిలా ఏడిపిస్తున్నాడంటే వీడంత చాతగాని వెధవ ఈ ప్రపంచంలో ఉంటాడా?... ఉండదు... ఉండదు మరి...'' అతను నిద్రలోకి జారిపోయాడు.

"ఏవమ్మా! చంటాడికి ఏ చావు ముంచుకొచ్చిందని ఆ ఏడుపు"?

జోగిరాజు కేకలకి విజయ వాస్తవంలోకి వచ్చింది.

"పాలడబ్బా అయిపోయిందండీ"

"అయిపోతే?... పాలవాడు పాలు పొయ్యలేదా?"

"అదికాదండీ... చంటాడు డబ్బా పాలు తప్ప..."

"అవుమ. మప్పగలంగాని తిప్పవేం... మన సగటు మనుషులం అని మరిచిపోతే ఎలా? ఏ ఆవు పాలో, గేదెపాలో అలవాటు చేసుంటే ఇప్పుడీ ఏడుపులుండేవి కావు" అతను కసురుకున్నాడు.

విజయ మాట్లాడలేదు.

పది నెలల పసివాడు ఆకలికి ఉంగలు చుట్టుకుపోతున్నాడు. రెండు నెలలు దాటేక వాడికి తల్లిపాలు కరువైపోయాయి అప్పట్నుంచి పట్టు పాలు పోస్తున్నారు. ఓ స్పెషల్ బ్రాండ్ డబ్బా పాలు తప్ప ఏ పాలిచ్చినా ముట్టడు. బలవంతంగా పట్టిస్తే చంటాడికి జబ్బు చేస్తుంది.

అవన్నీ జోగిరాజుకి తెలుసు. అతనికి క్రిందటి క్షణం మాట్లాడిన విషయం ఈ క్షణం గుర్తు ఉండదు. ఈ క్షణం మాటలు మరుక్షణం వినిపించవు. అతని తత్వమే అంత.

"ఇలా అయితే మా పిల్లల్ని పెంచగలిగే వాళ్లమా? చిన్నతనంలో మీ ఆయనకి ఆ పాలూ ఈ పాలూ అనకుండా ఏ పాలుపడితే ఆ పాలు పట్టే వాళ్లం. కాదని మొరాయిస్తే వీధి అరుగుమీద పడుకోబెట్టే వాళ్లం... ఈ వేలెడు వెధవని కూడా అలాగే చెయ్యాలి... ఛీ.. ఛీ... దరిద్రపుగొట్టు సంత... దరిద్రపుగొట్టు కొంప..." అంటూ అతను విసవిస లాడుతూ వెళ్లిపోయాడు.

విజయకి అతని మాటలు వినడం కొత్తేమీ కాదు.

నిన్ననే పాల డబ్బా అయిపోయింది. అప్పట్నుంచి కాంచనరావు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఊళ్లో అన్ని షాపుల్లో వాకబుచేశాడు. దొరక లేదు. రాత్రి చంటాడ్ని ఆపడం గగనమైంది. విజయకి అన్నం సహించలేదు. ఆవు పాలు బుడ్డీలో పోసి, నోటికందిస్తే చంటాడు విదిలించుకొని తోశాడు. సీసా ముక్కలై పాలు నేలపాలయ్యాయి. కాంచనరావుకి కోపం ముంచుకొచ్చి ఒక్కటిచ్చాడు. దాంతో చంటాడు 'కయ్' మంటూ అరగంటసేపు పట్టిన గుక్క విడిచిపెట్టలేదు.

ఆ రోజు ఉదయాన్నే కాఫీ అయినా తీసుకోకుండా కాంచనరావు సైకిలు వేసుకుని పక్క ఊరుకి వెళ్లాడు. అక్కడ కో-ఆపరేటివ్ స్టోరులో అప్పుడప్పుడు ఆ రకం పాలడబ్బాలు దొరుకుతాయి.

"నవీన్! మీ అన్నయ్య పాల డబ్బా కోసం నాగులాపల్లి వెళ్లారు. చంటాడ్ని ఆపడం కష్టంగా ఉంది. నువ్వెళ్లి ఆయన్ని తొందరగా తీసుకొస్తావా?" అని విజయ గెడ్డం గీసుకుంటున్న మరిదిని అడిగింది.

"అయాం సారీ, వదినా! పది గంటలకి నాకు ఓ అపాయింట్‌మెంటుంది. అమ్మో! నేను మిస్సవ్వటానికి వీల్లేదు" నవీన్

కుదరదని సమాధానం ఇచ్చాడు.

"నిన్నటి మంచి చంటాడు ఆకలికి ఏడుస్తున్నాడు నవీన్"

"అవే పాలు కావాలంటే ఎలా వదినా?"

"అలవాటయ్యా!.."

"అలవాటా, పాడా? మరో రెండు పూటలు డొక్కమాడితే ఇచ్చిన పాలు చక్కగా తాగుతాడు"

పది నిముషాల్లో ముస్తాబై ఈల వేసుకుంటూ మెట్లు దిగి వెళ్ళిపోయాడు నవీన్. చదువుపూర్తిచేసి మూడేళ్ళయినా ఎలాంటి బాధ్యతా లేకుండా ఊరిమీద జులాయిగా తిరిగే నవీన్ ఎంత అసంబద్ధంగా మాట్లాడగలడో ఆమెకి బాగా తెలుసు.

బరువుగా విజయ నిట్టూర్చింది.

చంటాడు ఏడుస్తున్నాడు విరామం లేకుండా.

*　*　*

ముసలాయన ఉద్యోగం నుండి రిటైర్ అయిపోయాడు.

పెద్దకొడుకు ఉద్యోగంలో వున్నా సమ్మెలో వున్నాడు.

చిన్నకొడుకు ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు.

ఒక్క కాంచనరావు సంపాదనమీదే ఇల్లు గడుస్తుంది. చిన్న బంట్రోతు ఉద్యోగం. చాలీచాలని సంపాదన. ఒకేసారి రెండుమూడు పాలడబ్బాలు కొని స్టాకు పెట్టుకునే తాహతు మధ్యతరగతి కుటుంబాల్లో ఉండదు. జోగిరాజు తనకొచ్చే ఫించనులో నెలకి ఓ వందరూపాయలు ఇంట్లో ఇచ్చినా అడపాదడపా అయిదూ పదీ అడిగి తీసుకుంటూనే ఉంటాడు. లేదంటే శాపనార్థాలు పెడతాడు. ఇంటర్వ్యూలకి అప్లికేషన్లకి సినిమాలకి, షికార్లకీ ప్రతినెలా అంతో ఇంతో నవీన్‌కి పెట్టుబడి పెట్టాల్సిందే! కాదంటే అల్లరి చేసి పరువు తీస్తాడు.

## పాపం... స్త్రీలు



స్త్రీలు, బాలికలు ప్రపంచ జనాభాలో 50 శాతం ఆక్రమిస్తారు. ప్రభుత్వానికి సంబంధించిన ఉద్యోగాలలో 30 శాతం మంది స్త్రీలు పని చేస్తున్నారు. అయితే వ్యవసాయ పనుల విషయంలో మాత్రం స్త్రీలు 60 – 89 శాతం మంది రంగంలో ఉంటారు. మన ఆహార ఉత్పత్తిలో 50 శాతం స్త్రీలవల్లే సాధ్యపడ్తోందంటే అతిశయోక్తి కాదు. స్త్రీలు మనకింత సేవ చేస్తున్నా... ప్రపంచ సంపదలో స్త్రీల వాటా ఒక్క శాతం మాత్రమే! ఇప్పటికీ ప్రపంచంలోని అనేక దేశాలలోని స్త్రీలకు ఓటు హక్కు కూడా లేదు. తమ కష్టనష్టాల్ని చెప్పుకొనే హక్కు అసలే లేదు. ఇంతటి దయనీయమైన స్థితిలో ఉన్న స్త్రీలకు మంచిరోజు లెప్పుడొస్తాయో కదా!

—జూపిటర్

ఇంటివి సాకుతుంది కాంచనరావే కనుక సంసారంలో ఎలాంటి ఒడుదుడుకులొచ్చినా అతనే చూసుకోవాలి. అన్ని బాధ్యతలూ బరువులూ అతనే స్వీకరించాలి.

ఎనిమిది గంటలకి తీయవలసిన స్టోరు ఇంకా మూసి కొనే ఉంది.

కాంచనరావు సైకిలుకి స్టాండు వేసి అక్కడ ఉన్న ఓ చిన్న బల్ల మీద చతికిలపడ్డాడు.

పాలకులు, నాయకులు ఎప్పుడూ ఉన్నవాళ్ళ గురించి లేనివాళ్ళ గురించే ఆలోచిస్తారు. కానీ ఉండీలేని తనలాంటి వాళ్ళ గురించి కొంచెం కూడా పట్టించుకోరు ఎందుకనో? అప్పుడప్పుడు కాంచనరావు తనలో తానే ప్రశ్నించుకుంటాడు.

పసిబిడ్డకు పాలివ్వడానికి తల్లికి ఆరోగ్యం ఉండదు. పాలడబ్బా కొనటానికి డబ్బు ఉండదు. అవసరం వున్న ఏ వస్తువూ ధర అందుబాటులో ఉండదు. చివరికి విషం కావాలనుకున్నా చీకటిలోనే దొరుకుతుంది కానీ వెలుగులో లభించదు. ఈ వ్యవస్థ తీరు ఏమిటో అర్థంకాదు.

విజయ చంటివాడి కోసం పాలడబ్బా తీసుకురమ్మని అడిగినప్పుడు తన చేతిలో చిల్లగవ్వలేదు. నెలాఖరు రోజులు. పైగా సమ్మె కారణంగా మరీ ఇబ్బంది ఏర్పడింది. స్నేహితుల్ని తెలిసినవాళ్ళని అడిగితే అతికష్టంగా పాతిక రూపాయల అప్పు దొరికింది. చేతిలో డబ్బు వున్నా మార్కెట్టులో డబ్బా దొరకడంలేదు.

పది గంటలకి సేల్స్‌మాన్ స్టోర్ తాళాలు తీస్తుంటే కాంచనరావు తన ఆలోచనల నుండి బయటపడ్డాడు.

ఆతృతగా అతను పాలడబ్బా కోసం వాకబు చేశాడు.

లేదనే మాట వినేసరికి అతనికి ముచ్చెమటలు పోశాయి. గుండెల్లో దడ పుట్టింది. కళ్లలో చంటాడి రూపం కనిపించింది. అక్కడ్నుంచి బరువుగా కదిలాడు.

కాంచనరావు సైకిల్ నడవలో ఉంచి గదిలోకి నడిచాడు.

చంటాడు ఏడుస్తున్నాడు విరామం లేకుండా.

తల్లి మనసు తల్లడిల్లిపోగా పిల్లాడ్ని భుజాన్న వేసుకుని అటూ ఇటూ పచార్లు చేస్తుంది విజయ.

జోగిరాజు సుష్టుగా భోంచేసి వాలుకుర్చీలో గుర్రు పెట్టి నిద్రపోతున్నాడు. అతనిలో చంటాడి ఏడుపుగాని విజయ కన్నీరుగాని కాంచనరావు ఆవేదనగాని ఎలాంటి స్పందన కలిగించలేదు.

ఉదయం చూసొచ్చిన సినిమాలో ప్రేమ సన్నివేశాల్ని తలచుకొని తెగ మురిసిపోతున్నాడు నవీన్. ప్రేమలోకి దిగిపొమ్మని అతని మనసు పదేపదే చెప్తుంది.

కాంచనరావు మంచంమీద నిస్సహాయంగా కూలబడిపోయాడు.

విజయ గ్లూకోజ్ కలిపి రెండు స్పూన్లు చంటాడికి బలవంతంగా పట్టింది. రెండేళ్ళ పిల్లాడిలా ఏపుగా కనిపించే చంటాడు — రెండు

రోజుల్నుంచి పాలు తీసుకోకపోవడం వలన బాగా నీరసించిపోయాడు. కళ్ళు లోతుగా పోయాయి. గ్లూకోజ్ వాటరు తాగిన కాసేపటికి నిద్రపోయాడు.

చంటాడ్ని ఊయల్లో వేసి, భర్త దగ్గరికి విజయ వచ్చింది. అతను తల కింద చేతులు పెట్టుకొని, కళ్లు మూసుకొని వెల్లకిలా పడుకున్నాడు. తలకిందులైె ఆలోచిస్తున్నాడు.

"లేవండీ... భోంచేద్దురుగాని..." అంది విజయ.

"నేను చేతగాని వాడ్ని విజయా!" మూలిగాడు కాంచనరావు.

కొన్ని నిముషాలు నిశ్శబ్దం.

"ఏరా, అన్నయ్యా! డబ్బాదొరికిందా?" చాలాసేపటికి నవీన్ అడిగాడు.

లేదన్నట్టు కాంచనరావు తల అడ్డుగా తిప్పాడు.

"అదేవిటీ... వరహాలుకి ఈ రోజు స్టాకు రావడం చూశాను"

అంతే!

నవీన్ మాట విన్న కాంచనరావుకి పోయిన ప్రాణం తిరిగి వచ్చినట్లయింది. దిగ్గున మంచం మీద నుండి లేచి, వరహాలు షాపువేపు పరుగుతీశాడు.

వరహాలు షాపు మూసివుంది. అతని అడ్రస్ తెలుసుకొని ఇంటికి వెళ్లాడు.

అతను అయిదారుసార్లు బజరు నొక్కితేగాని బయటకురాలేదు వరహాలు. గున్న ఏనుగులాంటి అతను కాంచనరావుని చూసి ముఖం ఇబ్బందిగా పెట్టాడు.

"ఏవయ్యా! వేళాపాళా లేదూ... బంగారం లాంటి నిద్ర పాడుచేశావు. ఎందుకయ్యా, కొంప మీద కొచ్చావు?" వరహాలు కసురుకున్నాడు. కాసేపు మూలుక్కున్నాడు. మరి కాసేపు విసుక్కున్నాడు.

అతను కసురుకున్నాడని కాంచనరావు తిరగబడలేదు. అతను మూలుక్కున్నాడని బాధపడలేదు. అతను విసుక్కున్నాడని



విరుచుకు పడలేదు. చివరికి ఎలాగో నోరు పెగుల్చుకొని, పాల డబ్బా ఒకటి ఇమ్మని అడిగాడు.

"ఆహా... ఈ మాత్రం దానికోసం హడావుడి చేస్తున్నావన్న మాట... సరి, యాభై తెచ్చావా?" వరహాలు దృష్టిలో పాలడబ్బా అనేది తవుడు ముద్దలాంటిది.

"చిన్న డబ్బా ఇప్పించండి సార్!" జేబులో ఉన్న పాతిక తీసి కాంచనరావు ఇవ్వబోయాడు.

"పెద్దవి మాత్రమే ఉన్నవి. కావాలనుకుంటే యాభైకి పైసా తగ్గదు" వరహాలు తలుపు వేసుకోబోయాడు, మొహం చిట్లించుకుంటూ.

కాంచనరావు ప్రాధేయపడ్డాడు. వరహాల కాళ్ళావేళ్ళాపడి బతిమాలేడు. తన కష్టాల్ని ఇబ్బందుల్ని ఏకరువు పెట్టుకున్నాడు. మిగిలిన పాతిక తర్వాత ఇస్తానన్నాడు. అయితే — వరహాలు కరిగిపోలేదు. ధుమధుమలాడిపోయాడు.

"ఇదిగో... ఈ రకం పాలడబ్బాలు వందిచ్చినా బ్లాకులో కూడా దొరకడం లేదయ్యా... ఏదో తెలిసినవాడివి అడుగుతున్నావని సరే అన్నాను. అరువూ వాయిదా ఉండవు. డబ్బు పట్రా. డబ్బా పట్టుకెళ్లు..."

** ** **

మరో పాతిక రూపాయలు కావాలి!

రెండు మూడు గంటలు కాంచనరావు తిరిగాడు. తెలిసినవాళ్ల దగ్గర చెయ్యి చూపాడు. ఆపద గట్టెక్కించమని అడిగాడు.

నిరాశ! నిస్పృహ!!

చంటాడు ఏడుస్తున్నాడు విరామం లేకుండా.

"బారసాల, విందులు చెయ్యడం మానేస్తే, ఈ రోజు డబ్బు కింత రొక్కటం పడేవాడివా? చేసేది 'బంట్రోతు పని' అని మరిచిపోతే ఎలా?" జోగిరాజు మాటలకి పెద్ద కొడుకు కుతకుత లాడిపోయాడు.

"అదెప్పటి మాట... ఆర్నెల్ల క్రితం ముచ్చట గురించి ఇప్పుడు దెప్పుతారేమిటి?"

ముసలాయన కొడుకుతో వాదనికి దిగాడు.

"ఆర్నెల్లంటే అరవై సంవత్సరాలా?... మనిషికి జాగ్రత్త అవసరం".

"అవును. మీ జాగ్రత్త ఏవిటో తెలుస్తుంది... అందుకే ఈ రోజు వరకు మనం అద్దె కొంపల్లో ఏడుస్తున్నాం."

"ఒరేయ్! నేను మిమ్మల్ని సంపాదించాను. మీకు చదువులు చెప్పించాను. మీ మంచి చూశాను. ఇంతవాళ్లని చేశాను. నా సంపాదనంతా మీకే పెట్టేన్నా... కానీ నువ్వో?... ఒక చంటి పీనుక్కి ముష్టి పాలడబ్బా సంపాయించలేకపోతున్నావు. నీ కన్నా చేతకాని వాడెవడుంటాడు?"

"నిజమే! నాది చాతకాని తనమే. మీరిచ్చినా ఇవ్వక పోయినా మాట్లాడను. ఎప్పుడూ మిమ్మల్ని కాదనను. నవీన్‌గాడు జులాయిగా

తిరిగినా అడ్డుచెప్పను. నా పెళ్లానికి పువ్వులు కొని పెట్టలేను. నా కొడుక్కి పాలడబ్బా సంపాదించలేను. నేను చాతకాని వాడ్నే."

చిలికి చిలికి గాలివాన మొదలయ్యింది.

"అబ్బబ్బా! ఇప్పుడీ వాదనలు ఎందుకండీ?... చంటాడి ప్రాణాలు నిలబెట్టండి. తొందరగా పాలడబ్బా తీసుకురండి. మీకు పుణ్యం ఉంటుంది" విజయ కళ్ళు ధారాపాతంగా వర్షిస్తున్నాయి.

చంటాడు ఏడుస్తున్నాడు విరామం లేకుండా.

"వేలెడు రాస్కెలు లేదుగాని ఒకటే ఏడుపు... ధణుతు ఎగర గొడుతున్నాడు." ఈవినింగ్ షైర్‌కి తయారవుతున్న నవీన్ ఒక్క క్షణం గట్టిగా చెవులు మూసుకున్నాడు.

"వేలెడు రాస్కెలుక్కూడా ఓ చిన్న పొట్ట ఉంటుంది. వాడికీ ఆకలవుతుంది. అందుకు ఏడుపూ వస్తుంది. ప్రాణమూ పోతుందిరా" కాంచనరావులో ఉడకుమోత్తనం లావాలా తన్నుకొస్తుంది.

"ఆహా... మమ్మల్ని అంటావేగాని ఆ గుంటడి గరాని ఏవిటని ఆలోచించావా?" జోగిరాజు కంయ్ మన్నాడు.

"వాడికి గరాని ఏవిటండీ... మన పరిస్థితి బట్టి వాడికా అలవాటు నేర్పాం."

"పది నెలలు కాలేదు... వాడిమీద ఉండే ఆప్యాయత — పాతికేళ్ళనుండి కలిసి ఉంటున్న తమ్ముడి మీద లేదు".

"వాడికి పాలుమాత్రం చాలు. కానీ, ఈ ఇంట్లో ఒకరికి కన్నీళ్ల మరొకరికి రక్తం కావాలి."

"నాన్నా! అన్నయ్య ఏమంటున్నాడో వింటున్నారా?"

"వాడి సంపాదనమీద బతుకుతున్నందుకు సిగ్గుపడి, పీనుగుల్లా పడి ఉండమంటున్నాడురా. లేపోతే మన ఆ బోరుండదని హెచ్చరిస్తున్నాడురా..."

పిడుగుల్లాంటి మాటలు... మేఘాల్లాంటి ఆవేశాలు... జడివానలాంటి కన్నీళ్లు...

చంటాడు ఏడుస్తున్నాడు విరామం లేకుండా.

విజయ బిగ్గరగా అరిచింది.

"ఆపండి... చంటాడి గురించి మీరెవ్వరూ పోట్లాడుకోవద్దు. ఆ దేవుడిచ్చిన ఆయుష్షుంటే బతుకుతాడు. లేకపోతే..." మధ్యలోనే ఆమె గొంతు పూడుకుపోయింది.



## తాగుడు

లక్ష్మి తలుపు తియ్యగానే తూలుకుంటూ ఇంట్లో కొచ్చాడు హరిశ్చంద్రుడు.

"హు. మళ్ళీ తాగేవచ్చారన్న మాట" అంది కోపంగా లక్ష్మి.

"ఇదిగో ఇలాంటి చచ్చుపుచ్చు కొశ్చెన్లు వెయ్యొద్దని ఏకెన్నిసార్లు చెప్పాను. పిచ్చిదానా! నేనాడైనా తాక్కుండా వచ్చానా?" అన్నాడు హరిశ్చంద్రుడు.

—ఐ.మోహనశర్మ (వెల్లూరు)

ఒక్క క్షణం వాతావరణం స్తంభించిపోయింది.

దేవుడు!

ఆమాట — కాంచనరావు బుర్రలో మెరుపులాంటి ఆలోచన తెచ్చింది.

ఆ ఇంట్లో విజయకి ఒంట్లో బాపులేనప్పుడు, చంటాడు పుట్టినప్పుడు, నవీన్ పరీక్షలు పాసయినప్పుడు, జోగిరాజుకి గుండెనొప్పి వచ్చినప్పుడు, కాంచనరావు బదిలీ ఆగిపోయినప్పుడు... ఇలా ఎన్నో సందర్భాల్లో దేవుడికి మొక్కుకున్నాడు. ముడుపులు చెల్లించారు. మొక్కిన ప్రతిసారి అంతో యింతో పూజకొట్టులో ఉన్న హుండీలో వేశారు. తిరుపతి వెళ్లినప్పుడు దేవస్థానం హుండీలో సమర్పించుకోవాలని వాళ్ల ఆకాంక్ష. ఆ విషయం జ్ఞాపకం వచ్చి కాంచనరావు తేలిగ్గా శ్వాస తీసుకున్నాడు. గుండెల్లో బరువుదించినట్లయింది.

ఇప్పుడు పాతిక రూపాయలు సమస్యకాదు. పాలడబ్బా కొనడం బరువు కాదు.

హుండీలో డబ్బు తీయడానికి ప్రయత్నించిన కాంచనరావుని పూజకొట్టు లోకి అడుగు పెట్టనివ్వలేదు జోగిరాజు. ఇంచుమించు అతను రౌద్రమూర్తి అయ్యాడు.

"ఒరేయ్, కాంచనా! నువ్విలాంటి అప్రాచ్యపు పనికి పూనుకుంటే నేను ప్రాణం విడుస్తానురా..."

"నాన్నా! ఒక్క పాతిక చాలు. జీతం అందగానే వడ్డీతో కలిపి ముడుపు చెల్లిస్తాను. నన్ను నమ్మండి."

"దైవాన్ని అపహాస్యం చెయ్యకు. ఒక్కపైసా తీయటానికి వీల్లేదు. దేవుడికి సమర్పించిన దాన్ని — మనం తిరిగి వాడు కోవటానికి కాదు. అలా చేస్తే మనకి పుట్టగతులుండవు..."

"పసివాళ్లు దైవంతో సమానం. చంటాడి కోసం దేవుడి సొమ్ము వాడుకుంటే తప్పులేదు, నాన్నా!..."

"అజరామరాలు లేనివాడు దైవం. అతన్ని కించపరచకు."

"అయితే, చంటాడ్ని ఆకలితో చంపుకోమంటారా?"

"నారు పోసిన వాడు నీరు పోస్తాడు"

"నా బిడ్డ నాకు ముఖ్యం... ఈ దైవంతో నాకు సంబంధంలేదు. మీరు కాదంటే, ఆ హుండీని పగలగొట్టి డబ్బు తీసుకుంటాను."

మూర్ఖత్వంపై నాస్తికత్వం తిరగబడింది.

చంటాడు ఏడుస్తున్నాడు విరామం లేకుండా.

విజయ ధారాపాతంగా కన్నీరు విడుస్తోంది. చెదిరిపోతున్న ధైర్యాన్ని కూడదీసుకుంటూ చంటాడ్ని గుండెలకు హత్తుకుంది.

"ఒరేయ్, అన్నయ్యా! నీ దౌర్జన్యాన్ని నేను సహించను. అందులో ఉన్నది నీ ఒక్కడి సొమ్మే కాదు. మా అందరి కాన్కలు ఉన్నాయి. మాకూ వాటాలు పెడతావా? అది జరగటానికి వీల్లేదు. మమ్మల్ని కాదని హుండీలో డబ్బు తియ్యటానికి నువ్వెవడివి?..." నవీన్

యిష్టం వచ్చినట్లు మాట్లాడేడు.

కాంచనరావు చాచిపెట్టి తమ్ముడ్ని కొట్టేడు. పూజకొట్టుకి అడ్డంగా నిలబడిన జోగిరాజుని పక్కకి తోశాడు. గబగబా గదిలోకి వెళ్ళి, పసుపుబట్టతో కట్టిన ఇత్తడి చెంబును బయటకు తీసుకువచ్చాడు.

కాంచనరావు గుండె గుభిల్లు మంది.

రెండు మూడొందల వరకు ఉండవలసిన హుండీలో కేవలం రెండు మూడు రూపాయల చిల్లర మాత్రమే ఉంది.

విజయకి కళ్ళు తిరిగినట్లయింది.

మొదట్లో ముసలాయన కంగారుపడినా — "నాకు తెలుసురా. దైవాన్ని ఎదిరిస్తే, ఇదే జరుగుతుంది..." అని గొణుక్కుంటూ అక్కడినుండి వెళ్ళిపోయాడు.

"అందులో డబ్బులు ఎవరు తీశారో నాకు తెలీదు... నేను ... నేను అప్పలు తియ్యలేదు..." పొడి పొడిగా చెప్పేసి, తలవంచుకొని రోడ్డుమీదికి దాటేశాడు నవీన్.

అరబుడ్డి రమ్ తీసుకొని 'రా' గడగడ తాగితే తప్ప ఒంట్లో వణుకు తగ్గదనుకున్నాడు వదుస్తున్న జోగిరాజు.

రెండురోజులు ఇంట్లో ఎవరికీ మొఖం చూపించకూడదని అప్పటికప్పుడే నిర్ణయం తీసుకున్నాడు నవీన్.

వస్తున్న కన్నీళ్లను ఆపుకోలేక, చంటాడ్ని సముదాయించలేక నిస్సత్తువుగా గుమ్మం దగ్గర కూలబడిపోయింది విజయ.

మళ్ళీ పాలడబ్బాకోసం ప్రయత్నాలు కొనసాగించటానికి కాంచనరావు బరువుగా కాళ్ళీడ్చుకుంటూ వీధిలోకి నడిచాడు.

* * *

అంతవరకు విరామం లేకుండా ఏడ్చిన చంటాడి ఆకలి, ఆర్తనాదం ఆ అర్ధరాత్రితో ఆగిపోయాయి.



## ఎవరిబిడ్డ?

ఈ రోజుల్లో పరీక్ష నాళికా పద్ధతి ప్రకారం పిల్లలు పుట్టడం అతి సామాన్యమైన విషయం అయిపోయింది. అయితే పెన్సిల్వేనియాకు చెందిన 'డాని ఎల్లెర్' అనే వ్యక్తి మొన్నిమధ్యన తన మాజీ భార్య మీద ఓ వింత కేసును నమోదు చేశాడు. అతడు అంటున్నదాన్ని బట్టి తాము విడాకులు తీసికోకముందు తన వీర్యాన్ని అనేకసార్లు భార్య పరీక్ష కోసమని తీసుకొని, భద్రపర్చి... విడాకులు తర్వాత అక్రమంగా దానిని ఉపయోగించి ఒక ఆడపిల్లని కన్నదట!

ఆ అమ్మాయి పోషణా భారం అతడిదేనని మాజీ భార్య వెల్లడించడంతో, ఆ పిల్ల పుట్టింది తన విడాకుల తర్వాత కాబట్టి, తనకెటువంటి ప్రమేయం లేదని ఎల్లెర్ కోర్టులో వాదిస్తున్నాడు— చూద్దాం మరి! ఎవరు గెలుస్తారో!

—జూపిటర్